నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

శుక్రవారం
28 ఫిబ్రవరి
2025
పేజీలు 8

గుంటూరు
పల్నాడు















# ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

**ఓటు హక్కు వినియోగించుకున్న పలువురు ప్రముఖులు**

**విస్తృత బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఉమ్మడి కృష్ణ- గుంటూరు జిల్లాలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ గురువారం ప్రశాంతంగా జరిగింది. ఈ రెండు జిల్లాల పరిధిలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేశారు. పలువురు గ్రాడ్యుయేట్లు ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా సాయంత్రం నాలుగు గంటలకు పోలింగ్ ముగిసింది. ప్రభుత్వం క్యాజువల్ లీవ్ ప్రకటించడంతో పెద్ద ఎత్తున పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోవటానికి పోలింగ్ కేంద్రాల వద్దకు ఉదయం 8:00 కి బార్లు తీరారు. ఎన్నికల్లో యువతి, యువకులు మునుపెన్నడూ లేని విధంగా ఓటింగ్ లో పాల్గొనడం విశేషం. గతంతో పోల్చుకుంటే ఈసారి ఎక్కువమంది పట్టభద్రులు అన్నిచోట్ల తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కృష్ణ-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ నుంచి మొత్తం 25 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. పోటీలో ఉన్న అభ్యర్థులు అందరూ పెద్ద ఎత్తున ప్రచారం చేయటం, అధికారులు కూడా ఓటింగ్ ఆవశ్యకతను వివరిస్తూ మిగతా 3వ పేజీలో

## కృష్ణ-గుంటూరు ఎమ్మెల్సీ ఎన్నికల్లో

# 65.59 శాతం పోలింగ్

**2,27,686 ఓట్లు పోలింగ్**

**గతంతో పోల్చుకుంటే పెరిగిన పోలింగ్ శాతం**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



ఉమ్మడి కృష్ణ-గుంటూరు జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గతంతో పోల్చుకుంటే ఈసారి ఎక్కువగానే జరిగినట్లు అధికారులు చెబుతున్నారు. పోలింగ్ ప్రారంభం నుంచి ముగింపు వరకు పట్టభద్రులు ఉత్సాహంగా పోలింగ్‌లో పాల్గొన్నారు. ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు నమోదైన పోలింగ్ శాతాన్ని, ఓట్ల వివరాలను వెల్లడించారు. ఏలూరు జిల్లాలో మొత్తం21 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. 16099 ఓట్లకు గాను11588 ఓట్లు పోలయ్యాయి. ఈ జిల్లాలో 71.98 శాతం నమోదయింది. కృష్ణాలో 77 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరిగింది. 63,114 ఓట్లపుగాను 42, 927 ఓట్లు పోలయ్యాయి. పోలింగ్ శాతం 68. 02 గా నమోదయింది. ఎన్టీఆర్ జిల్లాలో112 పోలింగ్ కేంద్రాల పరిధిలో 78,063 మంది ఓటర్లు ఉండగా 48,390 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోగా 61.99 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. గుంటూరు జిల్లాలో 149 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. మొత్తం 1,08,109 ఓటర్లు ఉండగా67,683 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా 62. 61 శాతం ఓట్లు నమోదయ్యాయి. బాపట్ల జిల్లాలో 34 పోలింగ్ కేంద్రాల పరిధిలో 24,493 మంది ఓటర్లకు గాను17,421 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా మొత్తం71.13 శాతం ఓటింగ్ నమోదయింది. పల్నాడు జిల్లాలో 90 పోలింగ్ కేంద్రాల పరిధిలో మొత్తం 57,238 మంది ఓటర్లు ఉండగా 39, 677 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 69.32% ఓటింగ్ నమోదయింది. కృష్ణ-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గంలో మొత్తం 3,47, 116 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకోగా 2,27, 686 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం ఈ పట్టభద్రు నియోజకవర్గంలో 65.9శాతం ఓటింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. మొత్తం 483 పోలింగ్ కేంద్రాల పరిధిలో 3:47 116 ఓట్లు ఉండగా 2,27,686 ఓట్లు పోలయ్యాయి.




# ఘనంగా గట్టుపల్లి ప్రసాద వితరణ



**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** చరిత్ర ప్రసిద్ధి చెందిన చేబ్రోలు లోని శ్రీ గంగా పార్వతీ సమేత.నాగేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవం అనంతరం గురువారం సాయంత్రం స్వామివారి రథోత్సవ కార్యక్రమం మండల కేంద్రమైన చేబ్రోలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ తెలుగుదేశం పార్టీ నాయకులు గట్టుపల్లి సుబ్రహ్మణ్యం రథోత్సవంలో పాల్గొన్న భక్తులకు, గ్రామస్తులకు పెద్ద ఎత్తున ప్రసాదాలు పంపిణీ చేశారు. పులిహెూర, చక్కెర పొంగలి, లడ్డు ప్రసాదాలను భక్తిశ్రద్ధలతో భక్తులకు అందజేశారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనే భక్తులకు ప్రసాద వితరణ చేయడంలో ఆయనది అందివేసిన చేయి. స్వగ్రామమైన చేబ్రోలుతో పాటు, గుంటూరు జిల్లాలోని పలు ప్రాంతాల్లో జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ఇతర దేవాలయాలకు గత కొంతకాలం నుంచి ప్రసాదాలు ఇవ్వడం, దేవాలయాలు, మిగతా 3వ పేజీలో

## ఓటు హక్కును వినియోగించుకున్న మన్నవ




**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో నగరంపాలెంలోని స్టాల్ గర్ల్స్ హైస్కూల్లో మొదటి ప్రాధాన్యత ఓటు హక్కుని వినియోగించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్.ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ.

## ఉప్పలపాడు వద్ద ప్రమాదానికి గురైన కాకాని గ్రామ ప్రభ ప్రమాదం...

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** రోడ్డు పక్కన పంట కాలువలో కాకాని గ్రామప్రభ విద్యుత్ ప్రభ పడిపోయింది. కోటప్పకొండ నుండి ప్రభని తిరిగి కాకాని తరలిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. లిప్రమాదంలో ఎవరికి గాయాలు కాకపోవడంతో గ్రామస్తులు.లిఊపిరి పీల్చుకున్నారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన నరసరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు, తక్షణమే కాకాని తరలింపుకు నాయకులతో ప్రజలతో మాట్లాడి పనులనీ డాక్టర్ చదలవాడ అరవింద బాబు పురమాయించారు.


## బ్రిటీషర్లకు సింహస్వప్నం “చంద్రశేఖర్ ఆజాద్” నేడు వర్ధంతి సందర్భంగా

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



నీపేరేంటని అడిగితే ఆజాద్ అని, తండ్రి పేరడిగితే స్వాతంత్రం అని, మీ ఇల్లెక్కడ అని అడిగితే జైలు అని సగర్వంగా న్యాయమూర్తికి చెప్పిన విప్లవ వీరుడు చంద్ర శేఖర్ ఆజాద్... అజాద్ ఈ పేరు వింటే చాలు తెల్లదొరలు గుండెల్లో రైళ్లు పరిగెత్తేవి. ఎక్కడ ఏ విధ్వంసానికి పథకం రచించి, తమపై దాడి చేస్తాడోనని ప్రాణాలు అరచేతబెట్టుకునేవారు. “ఇప్పటికీ మీ రక్తం మరగకపోతే.. అది మీ సిరల్లో ప్రహించే నీరు” అనే అద్భుతమైన కోట్ ను చంద్రశేఖర్ ఆజాద్ రాశారు. విప్లవాత్మక నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు.. బ్రిటిషర్ల దాస్య శృంఖలాల నుంచి భరతమాతకు విముక్తి కలిగించడం కోసం ఎందరో మహాత్ములు తమ ప్రాణాలను ఫణంగా పెట్టారు. మరెందరో వీరులు ఉరికంబమెక్కారు. అలాంటి వారిలో ముఖ్యులు భగత్ సింగ్, చంద్రశేఖర్ అజాద్. అత్యంత పిన్నవయసులోనే దేశం కోసం తమ జీవితాన్నే అర్పించిన మహాపురుషులు. దేశం గర్వించదగ్గ మహాపురుషుల్లో చంద్రశేఖర్ అజాద్ కూడా ఒకరు. 1903 జులై 23 న అలహాబాద్‌లోని ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన అజాద్ అసలు పేరు చంద్రశేఖర్ సీతారామ్ కేసరి. అజాద్ తల్లి అతడిని సంస్కృతంలో పెద్ద పండితుడు కావాలని కలలు గన్నారు. అయితే చదువు అబ్బకపోవడంతో తల్లిదండ్రుల ఒత్తిడి భరించలేక తన పదమూడో ఏట ముంబయికి పారిపోయి ఓ మురికవాడలో కూలి పనిచేసుకుంటూ జీవనం సాగించాడు. ఇక్కడ కష్టాల కన్నా సంస్కృతం చదవడమే మేలనిపించి తిరిగి ఇంటికి చేరుకుని 1921లో పాఠశాలలో చేరారు. అదే ఏడాది గాంధీజీ చేపట్టిన సహాయనిరాకరణ ఉద్యమంలో పాల్గొని స్కూల్ ఆవరణలోనే నినాదాలు చేయడంతో పోలీసులు అరెస్టు చేసి జైలుకు తీసుకెళ్లారు. పోలీసులు చంద్రశేఖర్‌ను కోర్టులో న్యాయమూర్తి ముందు హాజరు పరిచినప్పుడు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా నా పేరు అజాద్, నా తండ్రి పేరు స్వాతంత్రం అని, మేము నివసించేది జైల్లో అంటూ పలికారు. దీంతో న్యాయవాది 15 రోజులు జైలు, పదిహేను కొరడా దెబ్బలు శిక్ష విధించారు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత ఆంగ్లేయులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో భగత్ సింగ్, రాజ్‌గురు, పండిత రామ్‌ప్రసాద్‌లతో కలిసి పనిచేశారు. వీరి నాయకత్వంలో ఏర్పడిన హిందూస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్‌కు అజాద్ ముఖ్య వ్యూహకర్తగా పనిచేశారు. 1925 వరకు ఓ సాధారణ చదేశభక్తుడిగా తెలిసినా అదే ఏడాది జరిగిన కకోరీ రైలు దోపిడీతో అజాద్ పేరు దేశమంతా మారుమోగిపోయింది. 1929లో లాలాలజపతి రాయ్‌పై అకారణంగా దాడిచేసి ఆయన చావుకు కారణమైన బ్రిటిష్ అధికారి స్కాట్ హత్యకు పథకం వేశారు. అయితే పోలీస్ స్టేషన్‌ను నుంచి స్కాట్ బయటకు వచ్చే సమయంలో అతడిని చంపడానికి పథకం వేసినా అది విఫలమైంది. ఆ సమయంలో బయటకు వచ్చిన సాండర్స్‌ను స్కాట్‌గా భావించి తుపాకితో కాల్చి చంపారు. వీటిలో కీలకంగా వ్యవహరించిన అజాద్ యువతలో దేశభక్తి రగలించాడనడంలో ఎలాంటి సందేహం లేదు. చావు నా చేతుల్లోనే ఉంది, శత్రువుల తూటాలకు ఈ అజాద్ బయపడడంటూ చేసిన నినాదం జాతీయోద్యమ కాలంలో ప్రాచుర్యం పొందింది. అవిశ్రాంత యోధుడిగా పేరుగాంచిన అజాద్‌ను అతని సన్నిహితులు క్విక్ సిల్వర్ అని పిలుచుకునేవారు. 1931 ఫిబ్రవరి 27 ఉదయం అలహాబాద్‌లోని అల్‌ఫ్రెడ్ పార్క్‌లో సుఖదేవ్‌తో సమావేశమైనట్లు సమాచారం అందుకున్న పోలీసులు అజాద్‌పై హఠాత్తుగా దాడి చేశారు. వారి నుంచి తప్పించుకోడానికి ప్రయత్నించిన అజాద్‌పై పోలీసులు కాల్పులు జరపడంతో భయపడకుండా వారిని ఎదురించాడు. సుఖ్‌దేవ్ అక్కడ నుంచి తప్పించుకునే వరకు వారితో పోరాడి అజాద్ తన రివాల్వర్‌తోనే ప్రాణార్పణ చేసుకున్నాడు. తన చివరి క్షణం వరకూ భారతమాత కోసం పోరాడి శత్రువుకు చిక్కకుండా ఎంతో నిబ్బరంగా తననుతాను కాల్చుకోని వీరమరణం పొందాడు అజాద్ . ఈయన త్యాగం అజరామం.

# స్కిల్‌బి ద్వారా నర్సింగ్ స్టూడెంట్స్‌కు జర్మన్ భాషలో శిక్షణ





- ఏటా వెయ్యిమంది నర్సింగ్ విద్యార్థులకు జర్మనీలో ఉద్యోగాలు
- మంత్రి నారా లోకేష్ సమక్షంలో స్కిల్ బి అవగాహన ఒప్పందం

**మంగళగిరి మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో బిఎస్సీ నర్సింగ్, జిఎన్‌ఎం, ఎఎన్‌ఎం విద్యనభ్యసించే విద్యార్థినులకు జర్మనీ, ఐరోపాదేశాల్లో ఉద్యోగావకాశాలు లభించేలా శిక్షణ ఇప్పించేందుకు ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, స్కిల్ బి నడుమ అవగాహన ఒప్పందం కుదిరింది. రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఇరుపక్షాలు ఎంఓయుపై సంతకాలు చేశాయి. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... జర్మనీలో వృద్ధుల సంరక్షణ, హాస్పటల్స్ లో 3లక్షలమంది నర్సింగ్ అభ్యర్థుల కొరత ఉందని తెలిపారు. యూరప్ లో ముఖ్యంగా జర్మనీలో అవకాశాలను అందిపుచ్చుకునేందుకు గాను రాష్ట్రంలో నర్సింగ్ విద్యనభ్యసించిన విద్యార్థినులకు స్కిల్ బి ద్వారా జర్మన్ భాషలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని తెలిపారు. ఈ శిక్షణ వల్ల ప్రతిఏటా వెయ్యిమంది నర్సింగ్ విద్యార్థినులకు జర్మనీలో అత్యుత్తమ ప్యాకేజితో ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. స్కిల్ బి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కో ఫౌండర్ వింజమూరి రవిచంద్రగౌతమ్, సిఇఓ ఉజ్వల్ చౌహాన్ మాట్లాడుతూ... తమ సంస్థ ఆధ్వర్యాన ఇప్పటివరకు 10వేలమందికిపైగా విదేశాల్లో ఉద్యోగాలు కల్పించినట్లు చెప్పారు. స్కిల్ బి అంతర్జాతీయస్థాయి అత్యుత్తమ రిక్రూట్‌మెంట్ స్టార్టప్‌లలో ఒకటిగా ఉందని తెలిపారు. జర్మనీ, పోలాండ్, హంగేరీ, లిథువేనియా, లాట్వియా, ఇతర తూర్పు ఐరోపా దేశాలకు తమ సంస్థ ద్వారా అభ్యర్థులను రిక్రూట్ చేస్తున్నామని అన్నారు. ఎపిఎస్ఎస్డిసి భాగస్వామ్యంతో బిఎస్సీ నర్సింగ్, జిఎన్‌ఎం, ఎఎన్‌ఎం స్పెషలైజేషన్ తో గ్రాడ్యుయేషన్ పొందిన నర్సులకు జర్మన్ భాషలో ఉచిత శిక్షణ ఇచ్చి, ప్లేస్ మెంట్ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. స్కిల్‌బీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఎపిఎస్ఎస్డిసిలు భాషా నైపుణ్య కొరతను పరిష్కరించి, ఎపిని నైపుణ్య రాజధానిగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలు, విశాఖపట్నంలోని ప్రైవేటు నర్సింగ్ కళాశాలలు, ఉమ్మడి తూర్పుగోదావరి, విజయనగరం, శ్రీకాకుళం పరిసర ప్రాంతాల్లోని 4వేలమందికి పైగా నర్సింగ్ విద్యార్థులకు స్కిల్ బి ద్వారా జర్మన్ భాషలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపి స్కిల్ డెవలప్ మెంట్ అండ్ ట్రైనింగ్ ముఖ్య కార్యదర్శి కోన శశిధర్, ఎపిఎస్ఎస్డిసి సిఇఓ గణేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ మనోహర్, మెడిక్రూటర్ ఎండి రోనాల్డ్ రెస్కే పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల సరళిని పరిశీలించిన జనసేన పార్టీ నాయకులు





**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్సీ ఎలక్షన్స్ జరుగుతున్న విధానాని ఉదయం ఏటి అగ్రహారం ఎస్ కే బి ఎం స్కూల్, మరియు నేతాజీనగర్ స్కూల్ ఎలక్షన్ పోలింగ్ బూతులలో జరుగుతున్న తీరును జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదే వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు అడపా మాణిక్యాలరావు, శ్రీ విజేత హైస్కూల్ డైరెక్టర్ చేరుకూరి శ్రీహరి, 31వ డివిజన్ అధ్యక్షులు మధులాల్ గారు ఎమ్మెల్సీ ఎలక్షన్స్ పశ్చిమ నియోజకవర్గ ఎలక్షన్ కోఆర్డినేటర్ తాడికొండ కిషోర్ గారు జనసేనపార్టీ 29వ డివిజన్ సీనియర్ నాయకులు ఎర్రబూతుల శివ, అమరనాథ్, కార్యకర్తలు డివిజన్ నాయకులు నగర నాయకులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన మన్నవ





**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నరసరావుపేటలోని పోలింగ్ కేంద్రాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్, నరసరావుపేట పరిశీలకుడు మన్నవ మోహనకృష్ణ గురువారం పరిశీలించారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా నరసరావుపేట టౌన్, నరసరావుపేట మండలం, రొంపిచర్ల మండలం లోని పోలింగ్ కేంద్రాలను మరియు ఎన్నికల ప్రక్రియని పరిశీలించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస ఛైర్మన్, నరసరావుపేట పరిశీలకుడు ఈ సందర్భంగా మన్నవ మాట్లాడుతూ... ఆలపాటి రాజేంద్రప్రసాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గా గెలవబోతున్నారు. గ్రాడ్యుయేట్స్ ఓటర్స్ అందరూ కూటమి ప్రభుత్వం వైపే మొగ్గు చూపారు అని అన్నారు. చీకట్లో వైసీపీ ఎన్ని కుతంత్రాలు పన్నినా కూటమి అభ్యర్థి గెలుపుని ఆపలేరు అని మన్నవ మోహన కృష్ణ అన్నారు. ప్రభుత్వం మీద వ్యతిరేకత ఉందని ప్రజలకు చూపించాలని వైసీపీ విశ్వాప్రయత్నం చేస్తుంది. కానీ మార్చి 3వ తేదీనా వచ్చే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే చెప్తాయి ప్రజలంతా కూటమి ప్రభుత్వం వైపే వున్నారని మన్నవ మోహన కృష్ణ అన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే డా.చదలవాడ



**నరసరావుపేట, మేజర్ న్యూస్:**

నరసరావుపేట శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు కృష్ణ–గుంటూరు ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలలో భాగంగా గురువారం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు రాష్టంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమలను కొనసాగించే విధంగా పట్టభద్రులు అలోచించి తమ ఓటును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి



సత్తెనపల్లి మేజర్ న్యూస్ : పట్టభద్రులు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ సత్తెనపల్లి అభ్యర్థి జొన్నలగడ్డ విజయకుమార్ అన్నారు. కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గురువారం జడ్పీ బాలికోన్నత పాఠశాల్లో పోలింగ్ బూత్ నెం: 347 లో ఓటు వేశారు. జైభీమ్ రావ్ భారత్ పార్టీ తరుపున 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే గా పోటీ చేసిన ఆయన సతీమణి ప్రియాంక కూడా తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## ఓటు అనేది ఓ పెద్ద ఆయుధం : కన్నా

సత్తెనపల్లి మేజర్ న్యూస్: పట్టణంలోని జడ్పీ గర్ల్స్ హై స్కూల్ నందు కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్నరు మాజీ మంత్రి, సత్తెనపల్లి శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు వేయడం అనేది మన బాధ్యతని, ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కుని ఉపయోగించుకుని బాధ్యత నెరవేర్చవలసిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్య భారతదేశంలో ఓటు అనేది ఒక పెద్ద ఆయుధం అన్నారు. అనంతరం రాజుపాలెం మండలం లోని పోలింగ్ బూత్ లను సందర్శించారు.





# వృధాభరితం టైలర్ల జీవనం

## నేడు టైలర్స్ డే



**పెదకాకాని, మేజర్ న్యూస్:–**

ఇంజనీరులా గీతలు గీసి, డాక్టర్లా ముక్కలు చేసి, నరాలను దారాలుగా తలచి, కంటి చూపును సూదిగా మలచి, నిన్ను దర్జాగా తీర్చిదిద్దుతూ తను దర్జీగా మిగిలిపోతున్న వ్యధా భరిత దృశ్యం ఇప్పుడు ఎక్కడ చూసినా కనిపిస్తుంది. గుడి లేని గ్రామం, మనదేశంలో ఎక్కడ ఉండదో, టైలర్లు లేని గ్రామం కూడా ఉండదంటారు మన పెద్దలు ఇది నిజం. పరిణామ క్రమంలో ఇది మానవుడు ఆధునిక మానవునిగా ఎదిగిన క్రమంలో దర్జీ పాత్ర ముఖ్యమైనది. ప్రధాన మంత్రుల నుంచి మొదలుకొని సామాన్య మానవుని వరకు ఆకర్షణీయంగా, అందంగా కనిపించాలని తహతలాడుతారు. అందుకే మన జీవితంలో టైలరు పాత్రను ఒక భాగంగా చెప్పుకోవచ్చు. అంతటి ఘన చరిత్ర గల దర్జీ బ్రతుకు ఇప్పుడు రెడీమేడ్ దుస్తుల గాలిలో తెగిన గాలిపటంలా కొట్టుమిట్టాడుతొంది. 78 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో గ్రామ గ్రామాన వెలసిన దర్జీ దేవుళ్ళు తినడానికి తిండి లేకుండా దుర్భర స్థితిలో కాలం వెళ్లదీస్తున్నారు. పట్టణాల్లో, గ్రామాల్లో బట్టల షాపుల పంచలో మిషన్ పెట్టుకుని దశాబ్దాలుగా బట్టలు కుడుతున్న వీరిదశ మారలేదు. దుకాణాల యజమాని లక్షలకు పరిగెత్తుతుంటే అదే బట్టలు కుట్టే టైలర్లు మాత్రం పూట రీకానా లేక అల్లాడుతున్నాడు. బట్టలు కుట్టి కుట్టి కాళ్ళలోని సత్తు వంతా తగ్గిపోయి, కళ్ళలోని దృష్టి మందగించి, వయసు కరిగి వృద్ధాప్యంలోకి అడుగుపెట్టిన వారిని ఆదుకునే దిక్కు లేక వృధాభరిత చిత్రాలుగా మిగిలిపోతున్నారు. రాష్ట్రంలో ఉన్న టైలర్ ల గురించి ఇప్పటివరకు ప్రభుత్వం గట్టిగా పట్టించుకున్న దాఖలాలు లేవు. రాజకీయ పార్టీలు ఎగురు వేసే జెండాలను అందంగా పుట్టే టైలర్లు మన పాలకుల కళ్ళకు కనిపించ లేదన్నది జగమెదిగిన సత్యం. దీనికి కారణం టైలర్లలో ఐకమత్యం లేకపోవడమేనని కొందరు దర్జీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పెదకాకాని మండలం చుట్టుపక్కల గ్రామాల్లో కలిపి సుమారు 4, 5 వందల మంది పైగా టైలర్లు ఉన్నారు.

### టైలర్స్ ఉంటే ఎలా వచ్చిందంటే

టైలర్స్ డే గురించి రెండు కథనాలు ప్రచారంలో ఉన్నాయి. కుట్టు మిషన్ కనుగొన్న విలియం హువే పుట్టినరోజు అయిన ఫిబ్రవరి 28న అంతర్జాతీయ టైలర్స్ డే గా ప్రకటించారనేది ఒక కథనం. విలియం హువే పుట్టిన తేదీ విషయంలో ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేవని కొందరు అంటారు. అద్భుత వృత్తి నైపుణ్యం కలిగిన ఒక టైలర్ ను బ్రిటీష్ అధికారి ఒకరు 28 ముక్కలుగా నరికారని, ఫిబ్రవరి నెలలో 28 రోజులు ఉంటాయి కనుక ఈనెల 28న టైలర్స్ డే గా ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారనేది ఒక కథనం. ఏది ఏమైనా ఫిబ్రవరి 28 ఇప్పుడు టైలర్స్ కు ఒక స్ఫూర్తి దినముగా చెప్పుకోవచ్చు.

### జీవనం దుర్భరం ఎస్.కే బషీద్

నేను 15వ,ఏట నుండే ఈ టైలరింగ్ లోకి వచ్చాను. నాకు ఇప్పుడు 72 సంవత్సరాలు. 57 సంవత్సరాలుగా ఈ టైలరింగ్ వృత్తిలో జీవనం సాగిస్తున్నాను. గతంలో లాగా ఇప్పుడు కొత్త కుర్రోళ్ళు టైలరింగ్ నేర్చుకోవడానికి రావడం లేదు. అప్పట్లో నా దగ్గరకి మిషన్ కుట్టే వాళ్ళు కాక ముగ్గురు,నలుగురు కుర్రాళ్ళు నేర్చుకుంటానికి వచ్చేవాళ్లు. ఇప్పుడు వారికి గిట్టుబాటు కాక మానేశారు. రెడీమేడ్ వచ్చిన తర్వాత టైలరింగ్ పూర్తిగా పడిపోయింది. వేరే గత్యంతరం లేక ఈ టైలర్ వృత్తినే నమ్ముకున్నాము. గత ప్రభుత్వం వారు టైలర్ పని చేసే వారికి సం.రూ.10వేలు ఇచ్చేవారు. కానీ ఇప్పుడు ప్రభుత్వం అవి ఇవ్వడం లేదు. ఇతర పనులకు వెళ్లలేక ఈ టైలరింగ్ తోనే జీవనం సాగిస్తున్నాను.

## పట్టభద్ర ఓటర్లకు పుష్పలతో స్వాగతం

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:**

పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు వినియోగించుకోనున్న పట్టభద్రులను వినూత్నంగా పుష్పాలతో స్వాగతం పలికారు మున్సిపల్ కమిషనర్ కె.ఆనంద్ కుమార్. అనంతరం ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రులంతా తమ ఓటును ఉపయోగించు కోవాలన్నారు. ఓటర్లకు నిబంధనలను వివరించారు. ఆయనతోపాటు మేనేజర్ సాంబశివ రావు ఇతర అధికారులు ఉన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు

## పోలింగ్ శాతం: 63.81






సత్తెనపల్లి మేజర్ న్యూస్: కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సత్తెనపల్లి నియోజకవర్గంలో ప్రశాంతంగా జరిగాయి.మొత్తం పట్టబద్రులు 9764 ఓటర్లు ఉన్నారు.గురువారం జరిగిన పట్టభద్రుల ఎన్నికలలో 6,231 మంది తమ ఓటు హక్కును వినియోగించుకొన్నారు. మండలాల వారీగా పోలైన ఓట్లు.నియోజకవర్గంలో మొత్తం 14 పోలింగ్ బూత్ లు ఉన్నాయి.సత్తెనపల్లి పట్టణం. 4,127 మంది ఓటర్లు ఉండగా 2,488 ఓట్లు పోలయ్యాయి.సత్తెనపల్లి రూరల్ 1,252 మంది ఓటర్లుండగా 826 ఓట్లు పోలయ్యాయి.ముప్పాళ్ళ మండలం.. 1,465 ఓటర్లుండగా 984 ఓట్లు






పోలయ్యాయిరాజుపాలెం మండలం1275 మంది ఓటర్లుండగా 815 ఓట్లు పోలయ్యాయి. నకరికల్లు మండలం 1,644 మంది ఓటర్లుండగా 1,118 ఓట్లు పోలయ్యాయి. అత్యధికముగా సత్తెనపల్లి పట్టణం లో 2,488 ఓట్లు పోలవ్వగా, అత్యల్పంగా రాజుపాలెం మండలంలో 815 ఓట్లు పోలయ్యాయి.

# ఉద్యోగులకు అభియోగాలు లేని పదవీ విరమణ అవసరం

### - సెంట్రల్ ట్యాక్స్, కస్టమ్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి

**గుంటూరు,రూరల్ మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ శాఖలలోని ఉద్యోగులు తమ ఉద్యోగ జీవితంలో ఎలాంటి తప్పులు, అభియోగాలు లేకుండా, ఉద్యోగ విరమణ చేయడం అదృష్టంగా భావించాలని సెంట్రల్ ట్యాక్స్, కస్టమ్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి అన్నారు. కన్నవారితోట జి.ఎస్.టి భవన్ లో సూపరింటెండెంట్ పోగుల ఆషా ఉద్యోగ విరమణ సభ గురువారం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ..విధి నిర్వహణలో తెలిసో తెలియకనో తప్పులు చేయడం వల్ల పలు శాఖల్లోని ఉద్యోగులు విజిలెన్స్ కేసులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అవి పరిష్కారం అయ్యేసరికి పదవీ కాలం కూడా ముగుస్తుందన్నారు. కొన్ని కేసులు రిటైర్మెంట్ తర్వాత కూడా వేదిస్తాయని, పెన్షన్ లో కూడా ఇబ్బందులు తలెత్తుతాయని వివరించారు. ఉద్యోగులందరూ విధినిర్వహణలో ఎలాంటి అభియోగాలు, అభ్యంతరాలు, ఆరోపణలు, లోపాలు లేకుండా పనిచేయాలని సూచించారు. పదవీ విరమణ చేస్తున్న ఆషా తన సర్వీసులో ఎటువంటి మచ్చ లేకుండా, పారదర్శకంగా, సమర్థవంతంగా పనిచేశారని కమిషనర్ కొనియాడారు. ఆమె అందించిన సేవలు ఉద్యోగులందరికీ మార్గదర్శకం కావాలన్నారు. జి.ఎస్.టి అడిషనల్ కమిషనర్





బి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ..ఆషా ఎన్నో సార్లు రక్తదానం చేశారని, అవయవ దానం చేయడానికి కూడా ముందుకు రావడం అభినందనీయమన్నారు.

అనంతరం ఆషాను ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు వారు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్లు వి.వి.రావు, నాగరాజు, రవికుమార్, మనోజ్ కుమార్, రాయలు, సీతారామరాజు సూపరింటెండెంట్లు గాదె శ్రీనివాసరెడ్డి, చిదేళ్ల ఈశ్వరరావు, చిట్టే వెంకట్ పెన్షనర్ల సంఘ నాయకులు రాజేశ్వరరావు, గుమ్మడి సీతారామయ్య చౌదరి, పి.వి.సత్యనారాయణ, పి.కోటేశ్వరరావు, సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

### అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో

# గాలికుంట టీకాలు

**ఈపూరు, మేజర్ న్యూస్**



పాడి రైతులు గాలికుంట వ్యాధిని అరికట్టేం దుకు తప్పకుండా టీకాలు పశువులకు వేయించు కోవాలని ఈపూరు పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పయ్యావుల శ్రీనివాసమూర్తి అన్నారు. గురువారం పయ్యావుల శ్రీనివాసమూర్తి మాట్లా డుతూ జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్ర మంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని మార్చి 1 నుంచి 30 వరకు చేపట్టడం జరుగు తుందని, పశువులకు వ్యాధి ప్రబలకుండా టీకాలిచ్చేందుకు ఈపూరు, బొల్లాపల్లి మండలాలలో నెల రోజుల పాటు కార్యాచరణ తయారుచేశామని,మండలానికి ఆరు టీంలు పనిచేస్తాయని,పశువైద్యాధికారితోపాటుగా పశువైద్య సిబ్బంది బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. 3 నెలల వయసు పైబడిన పశువులన్నింటికీ ఉచితంగా టీకాలు వేస్తామని,ప్రజాప్రతినిధులకు, పశుపోషకులకు సమాచారం ఇచ్చి చాటింపు చేయించి గ్రామాలకు ఉదయాన్నే వెళ్లి పశువులకు టీకాలు వేస్తామన్నారు. పశువులకు గాలికుంటు వ్యాధి ప్రమాదకరమైందని, ఈ వ్యాధి సోకిన పశువుల నోటిలో, కాళ్లలో పుండ్లు ఏర్పడి మేత మేయక, నడవలేక నీరసిస్తాయని,పాడి పశువుల్లో పాల ఉత్పత్తి పడిపోతుందన్నారు.

వ్యాధి సోకిన పశువులకు చికిత్స చేయకుంటే మరణిస్తాయన్నారు. పశువుకు టీకాలు వేసి చెవి పోగు వేసి పశువులు, వాటి యజమాని వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామన్నారు. పశుపోషకులు పశువులకు వ్యాధి నివారణ టీకాలు వేయించి వ్యాధులు సోకకుండా కాపాడుకోవాలని కోరారు.

# ఇద్దరు కార్మికులకు తీవ్రగాయాలు





సత్తెనపల్లి మేజర్ న్యూస్: పట్టణంలోని నాగన్నకుంటలో భవననిర్మాణ పనులు చేపడుతుండగా బిల్డింగ్ పైనుంచి జారిపడి ఇద్దరు కూలీలకు తీవ్ర గాయాలు అయ్యాయి. బిల్డింగ్ 3వ అంతస్తులో వాటర్ ట్యాంక్ పనులు చేస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. కూలీలు బాణావత్ రాంబాబు నాయక్ (32) ఖాజావాలి(40) లు సత్తెనపల్లి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

# ముళ్ళ పొదల పాలైన పసికందు

వినుకొండ మేజర్ న్యూస్



వినుకొండ మండలం నడిగడ్డ గ్రామ సమీపంలో గుర్తుతెలియని మగ బిడ్డను రోడ్డు పక్కన ముళ్ళ పొదల్లో పడేసిన గుర్తుతెలియని వ్యక్తులు వినుకొండ తాసిల్దార్ సురేష్ నాయక్ తెలిపిన సమాచారం మేరకు నడిగడ్డ గ్రామం కూతవేటు దూరంలో ఇటుక బట్టీల ప్రక్కన ముళ్ళ పొదలలో చిన్నపిల్ల ఏడుపులు వినిపిచ్చుటంతో అక్కడపనిచేసేవారు అప్పుడే పుట్టిన బాబును గుర్తించారు 108 కాల్ సెంటర్ కి సమాచరం తెలియజేయగా 108 సిబ్బంది వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి వైద్య సహాయం అందించారు ప్రస్తుతం పసికందు ఆరోగ్య తీవ్రంగా ఉందని తెలిపారు నవ మాసాలు మోసి చూడాల్సిన తల్లి ఏ ఇబ్బందులకు గురై తన కడుపున పుట్టిన బాబును ముల్లపాలు చేసిందని పలువురు బాధను వ్యక్తం చేశారు. ఏ తల్లికి ఇటువంటి పరిస్థితి రాకూడదని కోరుకున్నారు.

## మాజీ ఎమ్మెల్యేను కలిసిన గజ్జల



సత్తెనపల్లి మేజర్ న్యూస్: మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వర రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సత్తెనపల్లి నియోజకవర్గ పరిశీలకులు పడాల శివారెడ్డి, మండల కన్వీనర్ నక్కా శ్రీనివాసరావు, సొసైటీ మాజీ మెంబర్ సాయిరెడ్డి, ముప్పాళ్ళ గ్రామం మాజీ సర్పంచ్ భీమిరెడ్డి, ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

## కమనీయముగా శ్రీ స్వామి వారి కళ్యాణం



**పెదకాకాని,మేజర్ న్యూస్ :-**

మహాశివరాత్రి పర్వదినమున శ్రీ స్వామి వారికి రాత్రి గం.10.30 నుండి ఏకాథ ద్రవ్యములతో లింగోద్భవ అభిషేకము నిర్వహించినారు. లింగోద్భవ అభిషేకము, గ్రామోత్సవ సేవలో శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ దంపతులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. గం.12లకు గజవాహనంపై గ్రామోత్సవము అనంతరము దేవాలయ ప్రాంగణములో ఎదుర్కోలోత్సవము అత్యంత కమనీయముగా వేడుకగా జరిగినది. రాత్రి గం.2 నుండి శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వారి కళ్యాణము సుందరముగా వివిధ పుష్పములు, గజమాలలతో అలంకరించి ప్రత్యేకముగా ఏర్పాటు చేసిన కళ్యాణ వేదిక నందు అత్యంత వైభవోపే తముగా శ్రీ స్వామి వారి కళ్యాణము అర్చకస్వాములు నిర్వహించినారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్ని శ్రీ స్వామి వారి కళ్యాణమును వీక్షించినారు. ప్రముఖ కళ్యాణ వ్యాఖ్యాత పుల్లాభట్ల వెంకటేశ్వర్లుచే కళ్యాణ వ్యాఖానము చేసినారు. కళ్యాణోత్సవము అనంతరము గ్రామోత్సము నిర్వహించినారు. భక్తులకు శ్రీస్వామి వారి కళ్యాణ అక్షింతలు, లడ్డు ప్రసాదమును పంపిణీ చేసినట్లు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు.శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి దివ్య రథోత్సవముపెదకాకానిలోనిశ్రీ అన్నపూర్ణదేవి అలంకారములో శ్రీ భ్రమరాంబ అమ్మవారు శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానము నందు శ్రీ మహాశివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవములలో భాగముగా గురువారము శ్రీ భ్రమరాంబ అమ్మవారు శ్రీ అన్నపూర్ణదేవి అలంకారములో భక్తులను అనుగ్రహించినారు. ఉ. గం. 5 లకు సుప్రభాతసేవ, పంచహారతులు, నిత్యోపాసన, గ్రామబలిహరణ గం. 9 లకు శ్రీ స్వామి వారికి మహాన్యాసపూర్వక ఏకాథ రుద్రాభిషేకము జరిగినవి. శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల దివ్య రథోత్సవము ప్రత్యేక పూల అలంకరణతో మేళతాళములు, బ్యాండ్ మేళము మధ్య శ్రీ ఆసుకోళ్ళ సాంబయ్య, సత్తెనపల్లి వారిచే వీరభద్రుని పళ్ళెం, శ్రీ మురళీకృష్ణ కోలాట భజన సమాజము, పెదకూరపాడు వారిచే కోలాటము,ప్రత్యేక ప్రదర్శన నడుమ అత్యంత వైభవోపేతముగా రథోత్సవము జరిగింది. రథోత్సవము వెంట కోటాట ప్రదర్శన భక్తులను అకట్టుకున్నది. పెదకాకాని గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో శ్రీ స్వామి వారి దివ్య రథోత్సవమున శ్రీ స్వామి, అమ్మవార్లను విశేషముగా భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారని ఆలయ ఉపకమీషనరు దాసర శ్రీరామ వరప్రసాదరావు, దేవస్థాన పాలకమండలి ఛైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు, పాలకమండలి సభ్యులు తెలిపారు.

# వైభవంగా మంగలాద్రి మల్లేశ్వరుని దివ్య రథోత్సవం

## పాల్గొన్న మంత్రి నారా లోకేష్





**మంగళగిరి మేజర్ న్యూస్:**

శివరాత్రి వేడుకల్లో భాగంగా మంగళగిరిలోని బ్రహ్మసూత్రం గల శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన రథోత్సవంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ముందుగా ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. బాణసంచా కాల్చి తమ ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం నిర్వహించిన రథోత్సవంలో మంత్రి ఉత్సాహంగా పాల్గొన్నారు. భక్తుల శివనామ స్మరణ, అశేష జనసందోహం మధ్య రథాన్ని లాగారు. దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## కృష్ణాయపాలెంలో విశ్వేశ్వరస్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవంలో పాల్గొన్న మంత్రి

మంగళగిరిలో వేడుక అనంతరం కృష్ణాయపాలెంలోని శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ముందుగా ఆలయానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం విశ్వేశ్వర స్వామి వారిని మంత్రి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. విశ్వేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సంలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక ప్రజలతో కలిసి ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ నాయకుడితో వైసిపి సమన్వయకర్త గజ్జల

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :**

ఎమ్మార్పీఎస్ నాయకులు గరికిపాటి రవికుమార్ ను మర్యాదపూర్వకంగా అతని కార్యాలయానికి వెళ్లి కలిసిన సత్తెన పల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సత్తెనపల్లి నియోజకవర్గ పరిశీలకులు పడాల శివారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు చిలకా జయపాల్, 24 వ వార్డు కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, శ్రీనివాసరావు, మహేష్,సామేలు, ప్రభుదాస్, జ్ఞాన పాల్ తదితరులు పాల్గొన్నారు.



## అడుగడుగునా టిడిపి అక్రమాలు దౌర్జన్యాలు

**పెదకాకాని మేజర్ న్యూస్ :-**



కృష్ణా- గుంటూరు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌లో టిడిపి అక్రమాలు అడుగడుగునా దౌర్జన్యాలు చేస్తూ..కొంతమంది అధికారులు అతి ఉత్సాహం ఉదయం నుండే బూతు ఏజెంట్ల నిర్వహణ నుండి అక్రమాలకు పాల్పడ్డారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ పోలింగ్ బూతుల్లో డమ్మీ అభ్యర్థుల తరఫున ఏజెంట్లను ప్రతి బూతు లో ఇద్దరిని కూర్చోబెడతం జరిగిందన్నారు. తక్కెళ్ళపాడు, ఉప్పలపాడు గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెదకాకాని పోలింగ్ జరిగే ప్రాంతంలో దొంగ ఓట్లు వేయటానికి వచ్చారని తెలిపారు. మొత్తం పోలింగ్ బూతులు ఆక్రమించే ప్రయత్నం చేశారని,అక్కడ ఉన్న సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ కేఎస్ లక్ష్మణ్ రావు తరపున ఉన్న పోలింగ్ బూత్ ఏజెంట్లు దొంగ ఓట్లు వేసే వారిని నివారించే ప్రయత్నం చేసినట్లు తెలిపారు. ఈ క్రమంలో పోలీస్ వారి జోక్యంతో అందరిని బయటకి పంపించడం జరిగిందని తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంత దౌర్జన్యానికి పాల్పడటం తీవ్రంగా ఖండిస్తున్నామని, విజ్ఞులు అయినా గ్రాడిట్స్ ఎలక్షన్ లో కూడా ఇంత దౌర్జన్యానికి పాల్పడతాన్ని శివాజీ తీవ్రంగా ఖండించినట్లు తెలిపారు.

# ప్రభుత్వం నిరుద్యోగ భృతి కల్పించాలి



**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమి షన్ ద్వారా జాబ్ క్యాలెండర్ ప్రక టించాలని, నిరుద్యోగులకు నిరు ద్యోగ భృతి కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగాల్లో వయోపరిమితి దాటిన నిరుద్యోగ అభ్యర్థులకు వయోపరి మితి పెంచాలని కృష్ణా గుంటూరు గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గ పోటీ అభ్యర్థి గుమ్మ శ్రీనివాస్ యాదవ్ కోరారు. టార్గెట్ ఐఏఎస్ అకాడమీలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో గుమ్మా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడారు. నిరుద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించి దాదాపు 16 వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా పోస్టులు భర్తీకి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో పారదర్శకత చూపించాలని కోరారు. ఏపీపీఎస్సీ మొత్తాన్ని కూడా ప్రక్షాళన చేయాలనీ పేర్కొన్నారు. నిరుద్యోగులు యొక్క ఆశలు నిరాశ చేయొద్దు ఆ నిరుద్యోగులు జీవితాన్ని బాగు చేయాలని ఆలోచనతోనే ప్రభుత్వం అనేది ఉండాలి అని అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ పోటీ అభ్యర్థిగా 11 మ్యానిఫెస్టో అంశాలను ఆవిష్కరించానని, వాటిల్లో ప్రభుత్వం నుండి సాధించాల్సిన అంశాలను పోరాటం ద్వారా తప్పక సాధిస్తానని, నా పరిధిలో నేను చేయదగిన పనులను తప్పకుండా మేనిఫెస్టోలో పేర్కొన్నట్టుగా చేస్తానని గుమ్మా శ్రీనివాస్ యాదవ్ విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.

# పోలింగ్ నిర్వహణ పకడ్బందీ ఏర్పాట్లు

## - జిల్లా ఎస్పీ సతీష్ కుమార్



**గుంటూరు నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో కృష్ణా- గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కొరకు పగడ్బందీ ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. గురువారం జిల్లాలోని మంగళగిరి టౌన్, దుగ్గిరాల, తెనాలి 3 టౌన్, నగరంపాలెం పోలీస్ స్టేషన్ల పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాల వద్ద ఆకస్మిక తనిఖీ నిర్వహించి,అక్కడ చేసిన బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి, బందోబస్తుకు హాజరైన పోలీస్ అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. జిల్లాలో ఉన్న 43 పోలింగ్ ప్రదేశాల్లో(149 పోలింగ్ బూత్స్) ఉన్న 08 ప్రదేశాలను(29 పోలింగ్ బూత్స్) సున్నితమైనవిగా నిర్ధారించి అక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఎక్కువ మంది పోలీస్ అధికారులను, సిబ్బందిని కేటాయించడం జరిగిందని తెలిపారు.జిల్లాలోని పోలింగ్ ప్రదేశాలకు బ్యాలెట్ బాక్సుల తరలింపునకు 26 రూటులు ఉండగా ఒక్కో రూటుకు ఎస్సై స్థాయి అధికారిని ఇన్చార్జిగా నియమించి, బందోబస్తు సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహించడానికి అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బందితో పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ శాఖ తరపున చేయవలసిన అన్ని భద్రతా ఏర్పాట్లను చేయడం జరిగినదని తెలిపారు.

# ఆకట్టుకున్న ఊరేగింపు

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:** పట్టణంలోని అచ్చంపేట రోడ్డులో కొలువై ఉన్న శ్రీ దుర్గా అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవాలయం నుండి స్వామివారి ఊరేగింపు కనుల పండుగగా సాగింది. పట్టణంలోని పురవీధులలో సాగుతున్న ఈ ఊరేగింపులో బేతాళ వేషధారణతో, కోలాట ప్రదర్శనలతో, అఘోరాలతో, మేళ తాళాలతో కనక తప్పెట్లతో అంగరంగ వైభవంగా ఊరేగింపు జరిగింది. వివిధ కళాకారులు చేసిన నృత్యాలు చూపరులను విశేషంగా ఆకర్షించాయి. భక్తులు ఊరేగింపుగా వస్తున్న స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ట్రాఫిక్ కి ఎటువంటి అంతరాయం కలగకుండా పట్టణ పోలీసులు తగు చర్యలు తీసుకున్నారు.





# చదువుల్లోనే కాదు క్రీడల్లోనూ ఎస్ఆర్ఎం టాప్

**మెడల్స్ సాధించడమే సక్సెస్ కాదు... జీవితంలోనూ ఉన్నతంగా ఎదగాలి**

**ఒలింపిక్స్ అసోసియేషన్ ఇండియా ప్రెసిడెంట్, ఎంపీ పీటీ ఉష**

**ఏపీ ఎస్ఆర్ఎంలో ఘనంగా ప్రారంభమైన ఉద్గమ్ జాతీయ క్రీడోత్సవాలు**





**మంగళగిరి మేజర్ న్యూస్:** అంతర్జాతీయ స్థాయిలో ఇంజినీరింగ్ విద్యను అందిస్తోన్న ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ క్రీడల్లోనూ ప్రదమా స్థానంలో నిలబడటం అభినందనీయమని ఒలింపిక్స్ అసోసియేషన్ ఇండియా ప్రెసిడెంట్, రాజ్యసభ సభ్యురాలు పద్మశ్రీ పీటీ ఉష పేర్కొన్నారు. క్రీడలకు ఎంతో ప్రాధాన్యతనిస్తూ జాతీయ అంత ర్జాతీయ స్థాయికి క్రీడాకారులను అందిస్తోన్న వర్సిటీ యాజమా న్యాన్ని అభినందిస్తున్నానన్నారు గురువారం సాయంత్రం ఏపీఎస్ ఎం యూనివర్సిటీలో ఉద్గమ్ -25 జాతీయ క్రీడోత్సవాల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పి టి ఉష క్రీడా జ్యోతిని వెలిగించి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ ఆరోరా అధ్యక్షతన జరిగిన క్రీడల ప్రారంభ వేదికపై ఆమె ప్రసంగించారు.వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ మాట్లాడుతూ కిందటి కంటే ఈ ఏడాది క్రీడోత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నామనీ అంతర్జాతీ యంగా జరిగిన ఒలింపిక్స్లో వర్సిటీ విద్యార్థులు పతకాలు సాధించడం అభినందనీయ మన్నారు. క్యాంపస్ లైఫ్ మేనేజ్మెంట్ డైరెక్టర్ అనూప్ సింగ్, అసిట్ డైరెక్టర్ సునీతలు క్రీడల అభివృద్ధికి తీసుకుంటున్న దర్యలను వివరించారు. ఈ ఏడాది పోటీలకు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 30 యూనివర్సి టీలు, ఇంజినీరింగ్ కాలెజీల విద్యార్థులు 2 వేల మందికి పైగా పాల్గొంటున్నాదన్నారు. వాలీబాల్, క్రికెట్, ఫుట్బాల్ వంటి క్రీడలతో పాటు అథ్లెటిక్స్లోనూ పోటీలు కొనసాగుతున్నా యన్నారు. మార్చి 1న జరిగే ముగింపు వేడుకల్లో విజేతలకు రూ. 10 లక్షల విలువ బహుమతులు అందజేయడం జరుగు తుందన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి పీటీ అపును వైస్ ఛాన్సలర్ మనోజ్ ఆరోరాకు జ్ఞాపికను ప్రదానం చేశారు. అనంతరం జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ నుంచి క్రీడల్లో రాణిస్తున్న జీసీ రాజ్ (సేటింగ్), బాల ప్రసాదరెడ్డి (ర న్నింగ్), ఆకుల హైమలను సత్కరించారు. పి టి ఉష వీరిని అభినందించారు ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రర్ డాక్టర్ ఆర్ ప్రేమ్ కుమార, డీన్ వినాయర్, సీఎఫ్ ఏవో సుమ రీసెర్చ్ డిన రంజిత్, డైరెక్టర్ సిద్ధార్థ ప్రసారీ, డైరెక్టర్ రేవతీ బాలక్రిష్ణ, శ్రీపతి, వంశీ, విద్యార్థి సంఘ ప్రెసిడెంట్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

# పిడుగురాళ్ల లో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో మురళీకృష్ణ, తహసిల్దార్ మధుబాబు, మున్సిపల్ కమిషనర్ పి శ్రీధర్ వచ్చి మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయ ఓటర్లు గురువారం ఉదయం నుండే పోలింగ్ కేంద్రాల ముందు ఓటు హక్కు వినియోగించుకోవడానికి బారులు తీరారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఓటర్లు బారులు తిరిగి ఓటు హక్కును ఉద్యోగులు, మహిళలు, నిరుద్యోగులు పెద్ద ఎత్తున ఓటింగ్ లో అత్యధికంగా ఓటర్లు పాల్గొనడంతో 90 శాతం ఓటింగ్ నమోదు అయినట్లు ఎన్నికలను తహసిల్దార్ మధుబాబు, మున్సిపల్ కమిషనర్ పి శ్రీధర్ పర్యవేక్షించారు. సిఐ వెంకట్రావు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. అధికారులు చెప్పిన వివరాల ప్రకారం పోలింగ్ 331 బూతులో 990కుగాను840 ఓట్లు పోలైనట్లు, 330 బూతులో 900 ఓట్లకు గాను 831 ఓట్లు పోలైనట్లు బూతులో 510 ఓట్లకు గాను 440 ఓట్లు పోలైనట్లు తెలిపారు.329 ఏ లో 530 ఓట్లు గాను 440 ఓట్లు పోలైనట్లు ఎన్నిక అధికారులు తెలిపారు.

# తెనాలిలో 69.91శాతం ఓటింగ్ నమోదు





**తెనాలి, మేజర్ న్యూస్** ఉభయ కృష్ణా గుంటూరు జిల్లాల ఎన్నికల పోలింగ్ గురువారం ఉదయం 8 గంటలకు పట్టణంలో పోలింగ్ ప్రారంభ మైంది. నియోజకవర్గంలో 23,358 మంది పట్టభద్రులైన ఓటర్లు ఉండగా, 27 పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేశారు. కొల్లిపర మండలంలో మూడు పోలింగ్ బూతులు, తెనాలి అర్బన్, రూరల్ కలిపి 24 పోలింగ్ బూతులు ఏర్పాటు చేశారు. ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించు కునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. డిఎస్పీ బి. జనార్ధనరావు ఆధ్వర్యంలో, ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద పూర్తిస్థాయిలో భద్రత ఏర్పాట్లు చేశారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, అడిషనల్ ఎస్పీ రమణమూర్తి, ఆయా పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని భద్రతా ఏర్పాట్లను పరిశీంచారు. అధికారులకు పలు సూచనలు చేశారు. కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ లుతమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. స్థానిక అయితా నగర్ లింగారావు సెంటర్లోని పోలింగ్ బూత్ లో వైఎస్సార్సీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అన్నా బత్తుని శివకుమార్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

వేమూరి ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పట్టణంలోని పోలింగ్ కేంద్రాలకు వెళ్లి పోలింగ్ సరళిని పార్టీ శ్రేణుల ద్వారా తెలుసుకున్నారు. నియోజకవర్గం లోని 16 వేల 96 మంది ఓటు హక్కును వినియోగించుకోగా, వీరిలో 9406 మంది పురుష పట్టభద్రులు కాగా 6609 మంది మహిళా పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. సహాయ ఎన్నికల అధికారులు తాసి ల్దార్ కె వి గోపాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్ బి శేషన్న పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లు చేశారు.

## చేబ్రోలులో వైభవంగా రథోత్సవం

### పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజలు



**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చేబ్రోలు శ్రీ గంగా పార్వతీ సమేత నాగేశ్వర స్వామి రథోత్సవం గురువారం అత్యంత వైభవంగా జరిగింది. బుధవారం రాత్రి అత్యంత వైభవంగా స్వామివారి కల్యాణాన్ని నిర్వహించిన అనంతరం కన్నుల పండుగ రథోత్సవాన్ని నిర్వహించారు. ఈ రథోత్సవంలో పరిసర గ్రామ ప్రాంతాల నుంచి కూడా పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. సాయంత్రం 4 గంటలకు నాగేశ్వర స్వామి దేవాలయం వద్ద ఉన్న రథశాల నుంచి. రథం కదిలింది. కనుల విందుగా రకరకాల పూలతో తీర్చిదిద్దిన రథంపై శ్రీ గంగా పార్వతి సమేత నాగేశ్వర స్వామి ని కొలువు దీర్చారు. రథసాల వద్ద నుండి బయలుదేరిన రథానికి రెండు వైపులా ఏర్పాటుచేసిన ప్రత్యేక మోకు లను పట్టుకొని చుట్టుప్రక్కల నుంచి వచ్చిన భక్తులు, ప్రజానీకం లాగుతూ సుమారు రెండు కిలోమీటర్ల చుట్టూ తిరుగుతూ రథాన్ని లాగుతూ మళ్లీ తిరిగి రథశాల వద్దకు తీసుకువచ్చి రథశాలలో ప్రవేశం కల్పించారు. రథశాల నుండి ప్రసిడెన్సిపబ్లిక్ స్కూల్, జి బి సి రోడ్, పాత పోలీస్ స్టేషన్, గొల్లపాలెం రోడ్డు మీదుగా రథయాత్ర సాగింది. జి బి సి రోడ్డు పై ఇరువైపులా ఉన్న ప్రజానీకం రథాన్ని లాగి తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు చేబ్రోలుకు చెందిన తెలుగుదేశం నాయకులు గట్టుపల్లి సుబ్రహ్మణ్యం ఉచితంగా లడ్డు, చక్కెర పొంగలి ప్రసాదాన్ని భక్తులకు అందజేసి తన వితరణను. చాటుకున్నారు. చేబ్రోలు గ్రూపు దేవాలయాల ఈఓ ఇమ్మడిశెట్టి వినయ్ కృష్ణ ఏర్పాట్లను పర్యవేక్షించారు. రథయాత్రకు ముందు ఆలయ అర్చకులు నాగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# అంగరంగ వైభవంగా అమరేశ్వరుని రథోత్సవం







**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** అమరావతి శ్రీ బాల చాముండికాదేవి సమేత అమరేశ్వర స్వామి వారి దివ్య రథోత్సవము గురువారం ఘనంగా జరిగింది. వేలాది మంది భక్తులు ఈ రథోత్సవానికి హాజరయ్యారు. శివనామస్మరణతో అమరావతి వీధులన్నీ మారుమోగాయి. భక్తులకు పలు స్వచ్ఛంద సంస్థలు ఆహారం, మంచినీళ్లు అందజేశాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటను జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. పలువురు భక్తులు కృష్ణానదిలో పుణ్యస్నానాలు చేశారు. సాయంత్రం 4గంటలకు రథోత్సవం ప్రారంభమైంది. ఆలయ ఈవో దగ్గరుండి రథోత్సవాన్ని పరిశీలించారు.





## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం జిల్లా పరిషత్ హైస్కూల్లో గురువారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని తాసిల్దార్ నాగమల్లేశ్వరరావు తెలిపారు. మండలం మొత్తం ఎనిమిది వందల తొమ్మిది ఓటర్లు గాను 711 ఓ టర్లు హాజరయ్యారని ఆయన తెలిపారు. మండలంలో 144 సెక్షన్ అమలు మధ్య ఎస్సై కే సతీష్ బందోబస్తు ఏర్పాటు చేసి ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగేటట్లు కృషి చేశారు.


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది, అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.



## నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

| | | | |
|---|---|---|---|
| పి. బాలు (చిన కొండయ్య) బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777 | జి.శ్రీనివాసరావు గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987 | | వి.వెంకటరెడ్డి బొల్లాపల్లి రిపోర్టర్ సెల్ : 80191 99991 |
| ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466 | జి.హిరన్మాయి (కన్నల్) నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్ | | చెట్టిపోగు కాశి దాచేపల్లి రిపోర్టర్ సెల్ : 9963343327 |
| శేషగిరి రాజు మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 8341408201 | వై.ఏసుబాబు గురజాల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9866246951 | చెవుల రంగారావు మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్ : 9490544635 |
| యం.కృష్ణ మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9393309149 | వి.రవికుమార్ తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 99083 38200 | డి. చైతన్య వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9381968453 | వి.లూథర్ నరసరావుపేట రిపోర్టర్ సెల్ : 7799382078 |
| జి.ఏలియా ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్ : 9392231959 | బి.సాంబశివరావు రాజుపాలెం రిపోర్టర్ సెల్ : 9949382676 | రమేష్ దుగ్గిరాల రిపోర్టర్ సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు పెదకాకాని రిపోర్టర్ సెల్ : 9948175840 |
| కె.నాగరాజు రిపోర్టర్, గుంటూరు సెల్ : 7799881000 | డి.రమేష్ ఈపూరు రిపోర్టర్ సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ నూజెండ్ల రిపోర్టర్ సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్ శావల్యాపురం రిపోర్టర్ సెల్ : 7989434737 |
| అక్కిరెడ్డి నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ సెల్ : 9849134987 | బి.గురవయ్య వినుకొండ క్రైం రిపోర్టర్ సెల్ : 9908340426 | వి.లక్ష్మీనారాయణ రెంటచింతల రిపోర్టర్ సెల్ : 8500079075 | పి.వెంకటేశ్వర్లు దుర్గి రిపోర్టర్ సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్ వెల్దుర్తి రిపోర్టర్ సెల్ : 9912818723 | పి.మణికంఠ మాచర్లటౌన్ రిపోర్టర్ సెల్ : 7013169885 | ఎస్.డి.మహబూబ్ మాచర్ల క్రైం రిపోర్టర్ సెల్ : 9989124898 | ఎం.కోటేశ్వరరావు మాచవరం రిపోర్టర్ సెల్ : 6303775169 |
| డి.మల్లికార్జునరావు యడ్లపాడు రిపోర్టర్ సెల్ : 8309237441 | రమేష్ క్రోసూరు రిపోర్టర్ సెల్ : 9493148828 | ఎస్.విజయభాస్కర్ గుంటూరు రిపోర్టర్ సెల్ : 9440822538 | షేక్ నాగూర్ నకరికల్లు రిపోర్టర్ సెల్ : 98489 26300 |
| పి.ఆనంద్ వినుకొండ రూరల్ రిపోర్టర్ సెల్ : 8125125239 | నాగరాజు మంగళగిరి టౌన్ రిపోర్టర్ సెల్ : 9032258913 | రమేష్ నరసరావుపేట రూరల్ రిపోర్టర్ సెల్ : 7075942600 | "నేటి దినపత్రిక సూర్య" ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు. |